# నీలగిరి వార్త

neelagirivartha@gmail.com

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 16 శనివారం మే 2026 సంపుటి : 15 సంచిక :360 పేజీలు 12 వెల : 5/-



## ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం

మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ

హైదరాబాద్,మే15(నీలగిరి వార్త ) :

ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

- జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు
- వివరాలు వెల్లడించిన ఎన్‌టిఏ

న్యూఢిల్లీ,మే15(నీలగిరి వార్త ) :

ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. ...మిగతా 2 లో...

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల

- లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
- ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం




న్యూఢిల్లీ,మే15(నీలగిరి వార్త ) :

ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. ...మిగతా 2 లో...

## నందిగ్రామ్‌కు రాజీనామా చేసిన సువేందు

- భవానీపూర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తానని వెల్లడి



- రాజీనామాను స్పీకర్‌కు అదంచేసిన సిఎం

కోల్‌కతా,మే15(నీలగిరి వార్త ) :

పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి సువేందు అధికారి కీలక నిర్ణయం తీసుకున్నారు.

## 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని



- ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,మే15(నీలగిరి వార్త ):

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. ...మిగతా 2 లో...



## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

- రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,మే15(నీలగిరి వార్త ) :

హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. ...మిగతా 2 లో...

## పెట్రో ధరల పెంపు అనివార్యం

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

02





## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

- సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి

హైదరాబాద్,మే15(నీలగిరి వార్త ) :

ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృదం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ...మిగతా 2 లో...



## జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

- రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ
- దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి

సంగారెడ్డి,మే15(నీలగిరి వార్త ) :

తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ...మిగతా 2 లో...

## పరువు నష్టం కలిగించేలా వార్తల ప్రసారం

- సిటీసివిల్ కోర్టును ఆశ్రయించిన బండి సంజయ్



హైదరాబాద్,మే15(నీలగిరి వార్త ) :

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. ...మిగతా

## ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ

న్యూఢిల్లీ,మే15నీలగిరి వార్త )

పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింమంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ...మిగతా 2 లో...

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. .ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: దిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: దిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకో వాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్-ఫ్రం-హోమ్‌కు అనుమతించాలని సూచించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

# పెట్రో ధరల పెంపు అనివార్యం

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మే15(నీలగిరి వార్త ) :**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు. అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

# నందిగ్రామ్‌కు రాజీనామా చేసిన సువేందు

మొదటిపేజీ తరువాయి

ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో రెండు సీట్లలో గెలిచిన ఆయన నందిగ్రామ్ అసెంబ్లీ సీటుకు శుక్రవారంనాడు రాజీనామా చేశారు. గెలిచిన మరో నియోజకవర్గం భవానీపూర్‌ను తనవద్దే ఉంచుకున్నారు. నందిగ్రామ్ నియోజకవర్గానికి చేసిన రాజీనామాను స్పీకర్ రతీంద్ర బోస్‌కు సువేందు అందజేశారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం ఎవరైనా రెండు నియోజకవర్గాల్లో గెలిచినప్పటికీ ఒక నియోజకవర్గాన్ని14 రోజుల లోపు వదులుకోవాల్సి ఉంటుంది. నందిగ్రామ్ సీటుకు రాజీనామాచేసిన అనంతరం సువేందు మాట్లాడుతూ, భవానీపూర్ నుంచి తాను ప్రమాణస్వీకారం చేశారని, నిబంధనల ప్రకారం ఒక సీటును వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. నందిగ్రామ్ నియోజకవర్గం అభివృద్ధిని కొనసాగిస్తానని, నియోజకవర్గానికి తాను దూరమయ్యాయని ప్రజలు అనుకోవద్దని అన్నారు. ఫిరోజా బీబీ సమయం నుంచి కూడా తాను ఆ నియోజకవర్గం కోసం పాటుపడుతున్నట్టు చెప్పారు.

# పరువు నష్టం కలిగించేలా వార్తల ప్రసారం

మొదటిపేజీ తరువాయి

తనపై మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్‌లో పరువు నష్టం కలిగించేలా వార్తలు ప్రసారం చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కుమారుడు భగీరథ్ పోక్సో కేసుతో పాటు తనపైన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో తన పేరు, ఫొటోలు, వీడియోలు వాడొద్దంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పేరుతో ఇప్పటివరకు సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానళ్లలో ఉన్న వీడియోలను తొలగించాలని కోర్టును బండి సంజయ్ కోరారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రచారం జరుగుతోందని న్యాయస్థానానికి బండి సంజయ్ వివరించారు. ఈ క్రమంలో సోషల్ మీడియా, యూట్యూబ్, మీడియాలో బండి సంజయ్‌పై వచ్చిన కథనాలను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాల వరకు ఎలాంటి కథనాలు ప్రసారం చేయొద్దని న్యాయస్థానం స్పష్టం చేసింది. యూట్యూబ్, సోషల్ మీడియాలో బండి సంజయ్‌కి వ్యతిరేకంగా ఉన్న పోస్టులను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది.

# తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

మొదటిపేజీ తరువాయి

ఎస్‌ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్‌ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్‌ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్ గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు,్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూ సేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ - బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ లో సూమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, ఊఓఆం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్రం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

# ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

మొదటిపేజీ తరువాయి

దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

మొదటిపేజీ తరువాయి


శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

# తూప్రాన్ మున్సిపల్ పాలకవర్గ సమావేశం అభివృద్ధి పనులకు కౌన్సిలర్లు తీర్మానం.

**మెదక్ తూప్రాన్ మే 15 నీలగిరి వార్త**

**ప్రతినిధి :**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ చైర్పర్సన్ బోంది రజిని, మరియు కమిషనర్ పాతూరు గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలకవర్గ సభ్యులు పాల్గొని పల్లి అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యాలయం యొక్క కయార్డ్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు చేయుటకు, మున్సిపల్ పారిశుద్ధ మరియు వాటర్ సప్లై సిబ్బందికి యూనిఫామ్ కుట్టించుటకు, పట్టణంలో పలు వార్డుల యందు రబ్బర్ స్పీడ్ బ్రేకర్లు అమర్చుటకు , మిగిలిపోయిన సి సి రోడ్డు పనులు పూర్తి చేయుటకు వనమాత్సవాల్లో భాగంగా డివైడర్ మధ్యలో పూల మొక్కలు నాటుటకు కౌన్సిలర్ల సభ్యుల పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# విబి జి రాంజీ చట్టం రద్దు చెయ్యాలి.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధించాలని

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రత్నవరం గ్రామ కమిటీ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి కన్నెబోయిన సైదయ్య

నడిగూడెం :గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రత్నవరం గ్రామ కమిటీ కన్నెబోయిన సైదయ్యడిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో ఉపాధి హామీ పనులను బంద్ చేశారు. అనంతరం పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు కన్నెబోయిన సైదయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేసిన అనేక పోరాటాల ఫలితంగా పార్లమెంట్ లో వామపక్షాలు మద్దతుతో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో ఆమోదించదన్నారు. 2006 అక్టోబర్ 2 నుండి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని చెప్పారు. దీని ద్వారా కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులకు , చిన్న, మధ్య తరగతి రైతాంగానికి చేతినిండా పని కల్పించబడిందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పని కోసం పేదల వలసలు తగ్గాయన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులలో కనీస వేతనాలను పెంచుకోవడం జరిగిందన్నారు . ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు దేశంలో మొదటిసారి అమలు జరిగాయ అన్నారు. కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం వేతనాల రూపంలో పేదలకు ఇవ్వడం వలన ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పారు. పేదరికం, అప్పుల ఊబి నుండి కోట్లాది నిరుపేద కుటుంబాలు బయటపడ్డాయని గుర్తు చేశారు. 2008లో ప్రపంచంలో ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు భారతదేశాన్ని గట్టెక్కించినది గ్రామీణ ఉపాధి హామీ చట్టం అని నొక్కి చెప్పారు.పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలని డిమాండ్ చేశారు. 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు.రోజు కూలి రూ. 600 ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉధృతం అవుతున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. దీని స్థానంలో విబిజి రామ్ జి చట్టాన్ని తెచ్చిందని,గతంలో 90% నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే ఇస్తాము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేసిందన్నారు . పని దినాలను 125 రోజులకు పెంచినట్లే పెంచి వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొంది అన్నారు. కనీస వేతనం రోజు కూలి రూ 178 గా పేర్కొన్నదని,ఇది రాజ్యాంగబద్ధ పని హక్కును హరించడమే అని అన్నారు. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకో చూస్తున్నదని ఆరోపించారు.రోజు కూలి రూ. 307 ఇవ్వాలి కానీ రూ 150 మించి పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . వీటిని కూడా అనేక గ్రామాలలో గత సంవత్సరం చేసిన పనికి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు చేస్తున్న



పనికి నాలుగు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని చెప్పారు.వారం వారం కూలీల వేతనాలు ఇవ్వాలి అనే చట్టం డైరెక్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు.ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయి కానీ పని ప్రదేశంలో త్రాగడానికి నీరు, నీడకు టెంటు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్ వంటికనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం పేదలపై కక్షగట్టి పనిని తీసివేయాలని చూస్తున్నదని అందులో భాగమే అని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోలు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం తెచ్చిందని అన్నారు.అడవులు గుట్టలలో పని దగ్గర ఫోన్ సిగ్నల్స్ సరిగా లేక ఫోటోలు అప్లోడ్ కాకపోవడం ఫలితంగా పని చేసిన కూలీలు పనికిరాని వారుగా రికార్డులలో నమోదు అవుతున్నది. మరొకవైపు డ్రోన్ యంత్రం ద్వారా ఫోటోలు తీస్తున్న వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. కొత్తగా ఐరిస్ ఫోటోలుతీస్తామంటున్నారని,మెట్ల వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. పని దినాలు తక్కువ పేరుతో అసిస్టెంట్లను తీసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆధార్ కార్డు , జాబ్ కార్డు , బ్యాంకు ఎకౌంటు నంబర్ల లింకు పేరుతో లక్షలాదిమంది జాబ్ కార్డు లను తొలగించాలని అన్నారు. నిధులలో భారీ కోత విధించారని అన్నారు. ఆన్లైన్ పేమెంట్ పేరుతో వేతనాలను పెండింగ్ లో పెడుతున్నారని,తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని,అడిగినవారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.కూలీల పొట్ట కొట్టే విబిజీ రాం జీ చట్టం రద్దు చేయాలని అన్నారు.పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అన్నారు. పని దినాలను 150 రోజులకు పెంచుతాం , రోజు కూలి రూ 400 ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి రాజు, బత్తుల సత్యనారాయణ, వెలుగూరీ పిచ్చమ్మ, సంధ్యా,కుక్కడప్ సైదమ్మ, మిర్యాల వెంకన్న , వీరలక్ష్మి ,కన్నెబోయిన అనసూర్యమ్మ, బండారు పద్మ, కామల్ల లింగయ్య, కాసాని రాజ లింగయ్య, ఎరగని వీరబాబు, గాలి రామస్వామి, కూరాకుల సైదులు, ఉపేందర్ వీరయ్య రాములు శీను గ్రామఉపాధి కూలీలుతదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్ల నుండి ధాన్యం తరలించాలని బిఆర్ఎస్ మహాధర్నా

**దేవరకొండ నీలగిరి వార్త**

రైతులు ఆరుగాలం పండించిన వరి ధాన్యం కల్లాలలో రోజుల తరబడి ఉన్నప్పటికీ రైతు సమస్యలను ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో బి ఆర్ఎస్ నాయకులు మహాధర్నా నిర్వహించారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే గోదాములకు తరలించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కొండమల్లేపల్లి చౌరస్తాలో మానవహారం చేపట్టారు. వర్షాకాల సీజన్ ప్రారంభం కావస్తున్నప్పటికీ ఐకెపి సెంటర్ల నుండి దాన్యం తరలించకపోవడం బాధాకరమైన విషయం అని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం రైతులను నానా ఇబ్బందుల గురిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆరోపించారు. వరి ధాన్యం నిప్పంటించి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఐకెపి సెంటర్ల నుండి ధాన్యాన్ని గోదాములకు తరలించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# దేశ చరిత్రలోనే అత్యధికంగా వరిధాన్యాన్ని తెలంగాణ రైతాంగం పండించింది...!





## రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు...!!

## చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది...!

## ధాన్యం సేకరణలో తాలు, చెత్త పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు...!!

## రైతు వ్యతిరేక ప్రతిపక్షం మాటలు నమ్మవద్దు....!!!

## నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు సేకరణపై అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ ప్రొవైడర్లతో కలిసి సమీక్షా సమావేశాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తన నివాసంలో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మద్దతు ధర, తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు అమలుపై స్వయంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు .కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా లారీల సంఖ్యను పెంచి, ఎక్కడా సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.దేవరకొండలో అక్కడక్కడ లారీల కొరత, హమాలీల సమస్య ఉన్నదని దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఇతర అవసరాల కోసం ఉపయోగించే లారీలు, డీసీఎంలను కొద్ది రోజులు ధాన్యం తరలింపుకు వాడాలని అన్నారు.ధాన్యంలో తాలు చెత్త ఉందని మిల్లర్లు కటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.ముఖ్యంగా రైతుల పక్షపాతి ప్రభుత్వం పై ప్రధాన ప్రతిపక్షం విమర్శలు చేయడం సిగ్గుచేటు. గత పాలకుల హయాంలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించడానికి తీసుకునే నిర్ణయమే ఏప్రిల్ నెల చివరిదాకా పట్టేది.. ఖమ్మంలో రైతుల చేతులకు సంకెళ్లు వేసి నడిరోడ్డు పై నడిపించి జైల్లో పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. గత ప్రభుత్వ వరిస్తే ఉరి అంటే ప్రజా ప్రభుత్వం వరి వేసిన రైతులను ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తుంది అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా లేని విధంగా దేశ చరిత్రలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించాం.అందువల్లే అక్కడక్కడ అరకొర ఇబ్బందులు తలెత్తుతున్నాయి అని అన్నారు.కాబట్టి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులను సూచించారు.రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు, రైతు వ్యతిరేక ప్రతిపక్షం మాటలు నమ్మవద్దు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో రూ. 22 వేల కోట్లతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఈ యాసంగిలో కొనుగోలు చేయబోతుంది.

చివరి గింజ వరకు మద్దతు ధరత్వ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవోరమణా రెడ్డి డీఎస్పీ దేవరకొండ తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఆర్యవైశ్య మహాసభ పట్టణ కమిటీ అద్యక్ష ఎన్నికలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట పట్టణ కమిటీ అధ్యక్ష ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన సమావేశంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు మరియు ఎన్నికల నిర్వహణ బాధ్యతను చేపట్టే ఆర్యవైశ్య ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోటి చేసే అభ్యర్దులు నియమావళిని ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు 5000/- రూపాయలు డిపాజిట్ చేయాలని అన్నారు. నామినేషన్ పత్రంలో వున్న వివరాలను పూర్తి చేయాలని , నామినేషన్ పత్రంలో కోరిన విధంగా తగిన ఆధారాలు సమర్పించాలని అన్నారు. పట్టణ కమిటీ అధ్యక్ష ఎన్నిక 31 మే, 2026 తేదీన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయము ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.. ఎన్నికల సమయంలో అందరూ సంయమనం పాటించాలని, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగడానికి సహకరించాలని అన్నారు. సెల్ ఫోన్ లు తీసుకొని ఎవరు రాకూడదని తెలిపారు. ఓటు వేయడానికి ప్రభుత్వ గుర్తింపు కార్డు తీసుకుని రావాలని అన్నారు.

నియమావళిని అతిక్రమిస్తే తగిన చర్యలు చేపడుతామని తెలిపారు. నిర్వహణ కమిటీ సభ్యులు తటస్థంగా వుండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ కాపీలను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు, మాజి జిల్లా అద్యక్షులు కర్నాటి కిషన్, జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, పట్టణ అధ్యక్షులు మంచాల రంగయ్య, నాయకులు తోట శ్యామ్ ప్రసాద్, రాచర్ల కమలాకర్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, తప్సి గాంధి, గుండా శ్రీధర్, కొండా శ్రీనివాస రావు, విశ్రాంత ఉపాధ్యాయులు గుండా రమేష్, పి వి లక్ష్మినారాయణ, దేవరశెట్టి జనార్ధన్, వనమాల వెంకటేశ్వర్లు, దిండిగపు యాదగిరి, బిక్కుమళ్ల అరుణ్ కుమార్, ఓరుగంటి శ్రవణ్ కుమార్, తల్లాడ ఉపేందర్, సోమా సురేష్, బండారు శేఖర్, కంది బండ గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# కో ఆప్షన్ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ కో ఆప్షన్ సభ్యురాలు నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని నందీశ్వర్ నగర్ లో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి శ్రీనివాసరెడ్డి, నగేష్, సీత్యా నాయక్ ,దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు కి సన్మానం

సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**



రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల నూతనంగా నియామకమైన దొంగరి వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు, బొకేలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధినేతలు.కార్పొరేషన్ అభివృద్ధికి కృషిచేసి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని,తమరి హయాంలో అభివృద్ధి చెందాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, సమ్మెట సుబ్బరాజు,షేక్ మన్సూర్ అలీ, ముషం సత్యనారాయణ,మహ్మద్ మజీద్ భాయ్,పోతుల జానయ్య,ఎస్.కె బిక్కన్ సాబ్,బొడ్డు గోవిందరావు,శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్,ఎండి.సోహెల్,ఇబ్రహీం,నరసింహ చారి,కొమ్మగాని వెంకటేశ్వర్లు,రఫీ తదితరులు పాల్గొన్నారు.


# దేవరకొండలో పట్టపగలే భారీ దొంగతనం

## ఇద్దయ్య ఆశయాలు సాధిద్దాం

### సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 15:**

ఇద్దయ్య కలలుగన్న సమసమాజ స్థాపన కోసం మనం పని చేసినప్పుడే వారి ఆశయాలను సాధించిన వారు అవుతామని సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఇద్దయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పేద ప్రజలు అన్నగారిన వర్గాల కోసం?అహర్నిశలు పోరాటం చేసిన ఘనత సిపిఐ పార్టీకే ఉందని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు చలం పాండురంగారావు, కలకొండ సంజీవ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు టేకుమట్ల లింగస్వామి,రాపోలు సత్తయ్య, అయిత రాజు లక్ష్మయ్య, సీపీఐ టౌన్ సెక్రెటరీ కారింగ్ శ్రీను, టౌన్ అసిస్టెంట్ సెక్రటరీ దుబ్బాక రాములు, సీనియర్ నాయకులు కట్ట చెన్నయ్య , బాలిమ్ లింగయ్య, సుధాకర్ రెడ్డి, కొండపల్లి ముత్యాలు, పార్టీ ప్రజానాట్యమండలి నాయకులు పల్లె గోపాల్ రెడ్డి,పరమేష్, ప్రవీణ్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రధమ, ద్వితీయ ర్యాంకర్లను అభినందించిన ఎమ్మెల్యే

**నాంపల్లి నీలగిరి వార్త మే 15**

:ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 567 మార్కులతో కర్నాటి భువన మరియు వల్లపు శ్రీజ ఇద్దరు విద్యార్థులు మండల మొదటి ర్యాంకును, 562 మార్కులతో మారపాకుల జశ్వీత మండల రెండవ ర్యాంకులను సాధించినందులకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురువారం నాడు తన నివాసంలో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసిస్తూ ఇంత మంచి మార్కులు సాధించినందుకు గాను విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుతూ.. ఉన్నత లక్ష్యాల వైపు పయనిస్తూ... పుట్టిన గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను స్థాపించి, ప్రతి సంవత్సరం 100% ఫలితాలతో మండల మొదటి ర్యాంకులను సాధిస్తున్నందుకుగాను గాంధీజీ విద్యాసంస్థ యాజమాన్యం ను,ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, కందుల కృష్ణయ్య బుషిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## అసంపూర్తిగా ఉన్న స్కూల్ బిల్డింగును వెంటనే పూర్తి చేయాలి

### మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 15 :**

గట్టుప్పల్ మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల భవన నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు- మనబడి పథకాన్ని ప్రవేశపెట్టి అట్టి నిధుల నుండి నిర్మించే?బిల్డింగ్ అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయించి వెంటనే పూర్తి చేయాలని మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మన ఊరు మనబడి పథకాన్ని రద్దు చేయడంతో విద్యార్థులు బిల్డింగ్ పూర్తికాక చెట్ల కింద కూర్చుని చదువుకునే దుస్థితి ఏర్పడిందని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక నాయకులు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి నూతన భవనాన్ని నిర్మించాలన్నారు.









## ఉపాధ్యాయుని ఇంట్లో ఆరు తులాల బంగారం వెండి,నగదు అపహరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి కాలనీలో శుక్రవారం పట్టపగలే భారీ దొంగతనం జరిగింది. తాళం వేసి ఉన్న ఒక ఉపాధ్యాయుని ఇంట్లోకి చొరబడిన దుండగులు పెద్ద ఎత్తున బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదును దోచుకెళ్లారు.

**ఘటన వివరాలు:**

ఎల్ఐసి కాలనీ, పల్లె ప్రకృతి వనం పక్కన నివాసముంటున్న మూడవత్ బిఖ్యనాయక్ స్థానిక మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో ఆయన తన కుటుంబంతో కలిసి అన్నవరం, వైజాగ్ తదితర ప్రాంతాలకు విహారయాత్రకు వెళ్లారు. కాగా, అదే ఇంట్లో మరో ఉపాధ్యాయుడు అద్దెకు ఉంటున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆయన ఇంటి గేటుకు తాళం వేసి తన విధులకు వెళ్లారు.తిరిగి సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో ఆయన ఇంటికి వచ్చేసరికి, ఎదురుగా ఉన్న యజమాని ( బిఖ్య నాయక్) ఇంటి తాళం పగలగొట్టి కింద పడి ఉండడాన్ని గమనించారు. ఇంట్లో దొంగతనం జరిగిందని గ్రహించిన ఆయన వెంటనే యజమాని బిఖ్య నాయక్ కు మరియు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.

**అపహరణకు గురైన సొత్తు:**

బాధితుల సమాచారం ప్రకారం ఇంట్లో దాచి ఉంచిన:?6 తులాల బంగారం?25 తులాల వెండి?రూ. 4,000 నగదు దుండగులు అపహరించుకుపోయారు.రంగంలోకి క్లూస్ టీమ్ -- సిఐ వెంకట్ రెడ్డి దర్యాప్తు: బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు దేవరకొండ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వేలిముద్రలను, ఇతర ఆధారాలను సేకరించింది.

?ఈ దొంగతనంపై దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... దొంగలు పక్కా ప్రణాళికతోనే ఈ చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ప్రధాన తలుపుల తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు, లోపల చోరీ చేస్తున్న సమయంలో ఎవరూ రాకుండా ఉండేందుకు వెనుక భాగాన గడియ పెట్టుకున్నట్లు విచారణలో తేలిందన్నారు. దొంగతనం పూర్తయిన తర్వాత వెనుక వైపు దారి గుండానే వారు పారిపోయినట్లు గుర్తించామని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు సిఐ వెంకట్ రెడ్డి వెల్లడించారు.

## ఉపాధిహామీచట్టం ముద్దు" జి రాంజీ వద్దు"వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

### మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు వెల్లువ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 15**

మునగాల: మండల పరిధిలోని,గణపవరం గ్రామంలోమహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని కాపాడుకుందాం అని మోడీ సర్కార్ తెచ్చిన జిరాంచి పథకాన్ని రద్దు చేసి పేదలకు న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అఖిలభారత పిలుపులో భాగంగా ఉపాధి కూలీలు స్థానిక పంచాయతీ కార్యదర్శులకు జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని మెమొరండాలు అందజేయడం జరిగింది ఆయన ఈరోజు గణపవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మెమోరాండం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, మోడీ సర్కార్ కూలీలకు వ్యతిరేకంగా జి రాంజీ పథకం తీసుకురాటం చాలా అన్యాయమని ఆయన అన్నారు జి రామ్ జి ఉద్దేశం రానున్న కాలంలో కూలీలకు పని లేకుండా చేయడమే జిరాంజీ ఉద్దేశమని ఆయన విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు 2004లో వామపక్షాలు పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని రద్దు చేయటమంటే ప్రజా వ్యతిరేక కూలీల వ్యతిరేక ప్రభుత్వమని ఆయనఅన్నారు, ఈకార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షుడు చందా చంద్రయ్య , గణపవరం మాజీ సర్పంచ్ చందా నాగేశ్వరమ్మ, అంజయ్య,వెంకన్న, ఉపాధి కూలీలు మెట్లు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల వెలుగులో జ్ఞానోత్సవం

### తాండూర్ శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

### - ఉత్తమ పాఠకుల సన్మానం ఘనంగా

**నీలగిరి వార్తా ; తాండూర్**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా తాండూర్ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పుస్తక ప్రదర్శనతో పాటు ఉత్తమ పాఠకుల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠకుల కోసం వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శనకు ఉంచగా, పాఠకులు ఆసక్తిగా వీక్షించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, చదువుతో వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పాఠకులుగా దండ నాయకుల రవిశంకర్, రేవెల్లి చంద్రశేఖర్‌లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పార్ట్‌టైం స్వీపర్ చెరుకుపల్లి స్వామి మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని, అలాంటి విజ్ఞాన దేవాలయాలను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఉత్తమ పాఠకులు మాట్లాడుతూ తాము గ్రంథాలయం గురించి తెలిసినప్పటి నుంచి ప్రతిరోజూ వచ్చి దినపత్రికలు, వారపత్రికలు, ఇతర పుస్తకాలు చదువుతున్నామని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత తప్పనిసరిగా గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.



## యువకుడికి అండగా ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 15**

మునగాల: నడిగూడెం మండల పరిధిలోని కోదుపుంజుల గూడెంకు చెందిన తవనం చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం అనంతరం ఆయనను వెంటనే హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ప్రమాదం అకస్మాత్తుగా జరగడంతో అత్యవసర వైద్యం అవసరమైంది. అయితే ముందుగానే ఆయన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడంతో సుమారు రూ.2.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స పొందగలిగారు అనిఈ ఇన్సూరెన్స్ కారణంగా కుటుంబానికి భారీ ఆర్థిక భారం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అనుకోని ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి నిరూపించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.వైద్యుల సమాచారం ప్రకారం, సమయానికి ఆసుపత్రికి తరలించడం మరియు నిరంతర వైద్య సేవలు అందించడం వల్ల ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్బిఐ మేనేజర్ ధనుష్ కుమార్ బాధ్యుడికి కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.



## ఘనంగా అను శేఖర్ ల పెళ్లిరోజు వేడుకలు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 15:**

గట్టుపల్ మండలం తేరటుపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు మండలి శేఖర్ దంపతులు అనూ శేఖర్ పెళ్లిరోజు వార్షికోత్సవ వేడుకలను కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పెద్దమ్మ గుట్ట పైన కొలువుతీరిన లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. "అవధులు లేని ప్రేమానురాగాలతో మీ వైవాహిక జీవితం మరింత ఆనందంగా సాగిపోవాలని కోరుకుంటూ" ప్రేమానురాగాలతో వారికి కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. దంపతులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్రిక మిత్రులు అశోక్, స్వామి, మహేష్, యాదయ్య, నాగరాజు, మల్లేష్, సాయి, లింగస్వామి, వర్షిని, ప్రసన్న, సత్య తదితరులు పాల్గొన్నారు.




# పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతో ప్రజలను నట్టేట ముంచుతున్న మోడీ ప్రభుత్వం..

**కార్పొరేట్ దోపిడీకి కేంద్రం దాసోహం..**

**సీపీఐ నేత పానుగంటి పర్వతాలు**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

శేరిలింగంపల్లి నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ ప్రజలపై మరోసారి పెట్రోల్, డీజిల్ ధరల భారం మోపుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తోందని ఆయన ండిపడ్డారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న సమయంలో ఇంధన ధరల పెంపు సామాన్య ప్రజలపై మరింత భారంగా మారిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా ఛార్జీలు పెరిగి కూరగాయల నుంచి కిరాణా సరుకుల వరకు అన్ని వస్తువుల ధరలు అమాంతం [illegible] పేర్కొన్నారు.వ్యవసాయ రంగంలో డీజిల్ వినియోగం ఎక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆటో కార్మికులు, లారీ డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు జీవన సంక్షోభంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో మాత్రం ఇంధన ధరలను తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజల రక్తాన్ని పీల్చి కార్పొరేట్ మిత్రులకు లాభాలు చేకూర్చే విధానాన్ని సిపిఐ తీవ్రంగా



వ్యతిరేకిస్తోందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోయి "అచ్చే దిన్" పేరుతో ప్రజలను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు పన్నుల పేరుతో ప్రజల జేబులు ఖాళీ చేస్తోందని విమర్శించారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సిపిఐ డిమాండ్ చేసింది.లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరుస్తూ పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని పానుగంటి పర్వతాలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె. వెంకటస్వామి, శేరిలింగంపల్లి కార్యదర్శి చందు యాదవ్, కె. ఖాసీం, జటి శ్రీనివాస్, బి. నారాయణ, ఎం. వెంకటేష్, నరసమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా

**సామ వెంకట్ రెడ్డి**

**నాపై నమ్మకంతో పదవిని అప్పగించిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సామ వెంకట్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన సామ వెంకట్ రెడ్డి పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రెసిడెంట్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో నూతనంగా నవాబుపేట్ మండల పార్టీ అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. అదేవిధంగా. చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ అండతో మండల నాయకుల కృషితో నాకు ఇంత పెద్ద పదవిని అప్పజెప్పినందుకు పార్టీకి ఎల్లవేళలా కష్టపడి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని అదేవిధంగా మండలంలోని గ్రామాలలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రతి గ్రామానికి ప్రభుత్వ నిధులు వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ కి కట్టుబడి పని చేస్తానని సామా వెంకటరెడ్డి తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామంలో సర్పంచిగా కొనసాగానని అదే విధంగా నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పనిచేశానని అన్నారు.వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ధారాసింగ్ నేతృత్వంలో మండల అధ్యక్షుడు పదవి రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Mobile: 9000333[illegible]
Phone: 040-24602[illegible]
24603718, 24602[illegible]
E-mail: bommaamahesh@gmail.c[illegible]

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

. MAHESH KUMAR GOUD M.L.C.
esident

12 May, 2026

ORDER

In consultation with Shri DHARA SINGH JADAV, President, Vikarabad District Congress Committee, the proposals for the appointment of Mandal / Town Presidents in Chevella Assembly Constituency of Vikarabad District has been approved, with immediate effect.

| Sl. No. | Name of the Mandal / Town | Name of the President |
|---|---|---|
| 1 | Nawabpet | Shri Sama Venkat Reddy |

We sincerely hope and trust you will strengthen the Congress party by striving hard and put in every nerve to build up the organization from gross-root level.

(B. MAHESH KUMAR GOUD, MLC)
President, Telangana Pradesh Congress Committee



# నెరేళ్ల చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా విలేజ్‌లో ఉన్న నెరేళ్ల చెరువులో జరుగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి సి బాలకృష్ణ ,మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్,నార్నె శ్రీనివాసరావు , రవీందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, నెరేళ్ల చెరువును పర్యావరణ హితంగా, ప్రజలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చుట్టుపక్కల కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక యూ జి డి మళ్లింపు పైప్‌లైన్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. చెరువు కలుషితం కాకుండా సంరక్షిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు.చెరువు కట్ట పునరుద్ధరణ, అలుగు మరమ్మత్తులు, కట్ట బలోపేతం, ఫెన్సింగ్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ నిర్మాణం వంటి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపడతామని తెలిపారు. పనుల్లో ఎక్కడా రాజీపడకుండా, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు .ఇప్పటికే చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించి శుభ్రపరిచినట్లు గుర్తుచేస్తూ, స్థానిక ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకుని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దోమల సమస్య, అనారోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చెరువును పరిశుభ్రంగా



ఉంచేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.అదేవిధంగా చెరువులను కబ్జాలకు గురికాకుండా పరిరక్షించడం, సుందరీకరణ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. తామర పువ్వుల పెంపకం, పచ్చదనం, వాకింగ్ ట్రాక్‌లతో ప్రజలకు చక్కటి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తామని తెలిపారు. నియోజక వర్గంలోని అన్ని చెరువులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం , ఎంపీ చామల లను మర్యాద పూర్వకంగా కలిసిన రఘునాథ్ యాదవ్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

తెలంగాణ యాదవ సహకార సంస్థ లిమిటెడ్ ఛైర్మన్‌గా మారబోయిన రఘునాథ్ యాదవ్ కొత్త బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, శుక్రవారం బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారికి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నాను. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ పథకాల అమలు మరియు బీసీ శాఖా అభివృద్ధిపై వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. యువ నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ కి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి.






## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి మే 15

నీలగిరి వార్త ..


ప్రజలకు నాణ్యమైన మరియు తక్షణ వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యూబ్ డయాగ్నస్టిక్ డివైసెస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు త్వరితగతిన వైద్య పరీక్షలు మిర్వహణకు 50 హెల్త్ క్యూబ్ డయాగ్నస్టిక్ డివైసెస్ కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కిట్ల ద్వారా 16 రకాల వైద్య పరీక్షలు నిర్వహించవచ్చని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తక్షణ రోగ నిర్ధారణ పరీక్షలు చేసి సమయానికి చికిత్స అందించడానికి ఈ పరికరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీడీఎల్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అలాగే సిఎస్ఆర్ నిధులతో ప్రధాన ఆసుపత్రిలో వెంటిలేటర్లు, ఎంఆర్ఐ, సిటీ స్కాన్, సాంకేతిక నిపుణులు ఏర్పాటు వంటి ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం 203 పోస్టులను మంజూరు చేయించగా, రూ.14 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.పల్లె దవాఖానాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయని, అసంపూర్తి భవనాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. సిఎస్ఆర్, డిఎంఎఫ్ టిఎస్డిఎఫ్ నిధులను వైద్య రంగ అభివృద్ధికి విని యోగిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఆరోగ్య ంగా ఉండేలా వైద్యాధికారులు మరియు సిబ్బంది కృషి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లా డుతూ, జిల్లాలోని ప్రతి సబ్ సెంటర్‌లో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కిట్ల ద్వారా 16 రకాల వైద్య పరీక్షలను అక్కడికక్కడే నిర్వహిం చవచ్చని అన్నారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి పరీక్షల కోసం నమూనాలను జిల్లా కేంద్రంలోని టి హబ్ కు పంపించాల్సి వచ్చేదని, ఇప్పుడు అక్కడే పరీక్షలు చేసి వెంటనే చికిత్స అందించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు.ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధు సూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమ రయ్య, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పి లు తదితరులు పాల్గొన్నారు.బి

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుదాం

**- బీసీ జేఏసీ జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష**

పెద్దపల్లి ప్రతినిధి,నీలగిరి వార్త ..

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సభ్యత్వ ఇన్చార్జి జీవన్ రెడ్డిని పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ భేటీలో ఆమెతో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఆయనకు ఘనంగా శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి లో జీవన్ రెడ్డి కృషి వెలకట్ట లేనిదని, ఆయన నాయక త్వంలో క్షేత్రస్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మ రం చేస్తామని పేర్కొన్నారు. ప్ర జా సమస్యల పరిష్కారంలో నూ,పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంలోనూ ఆయన అందిస్తున్న సహకా రం స్ఫూర్తిదాయకమ ని కొనియాడారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. జీవన్ రెడ్డిని కలిసిన వారిలో బీఆర్ఎస్ సర్పంచులు మచ్చ అరుణ నాగరాజు, బుషి సదాశివ రెడ్డి, గ్రామ అధ్యక్షులు రావుల స్వామి గౌడ్,దాడి ఐలయ్య,ఉప సర్పంచ్ లోనే సదయ్య, ఉపా ధ్యక్షులు పిట్టల సది, యూత్ ప్రెసిడెంట్లు కలవేన మహేష్, కలవేన రాము,ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రెసిడెంట్ మచ్చ రాహుల్, స్వేరో జిల్లా ప్రెసిడెం ట్ మల్లారపు మహేందర్, కామిడి సంధ్య వెంకట్ రెడ్డి, కామిడి రవీందర్ రెడ్డి, కాసర్ల హనుమంత రెడ్డి, వార్డు సభ్యులు శ్రవణ్,మీడియా ఇన్చార్జి అబ్దుల్ మాలిక్, మహేందర్, హరీష్, ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ నాయకులు ఉమాపతి, పవన్,అవినాష్, అక్షయ్, గణేష్, సంజయ్, రాహుల్,అశోక్,రమేష్,అజీమ్,సాగర్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన టిడిపి నాయకుడు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో కొత్తచెరువును రైతులకు నీళ్లు నిలుపుదలకు లోతు చేయడం జరుగుతుంది ఉపాధి హామీ పథకం పనిచేసేవారికి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల ఏఎంసీ డైరెక్టర్ తెలుగు యువత అధ్యక్షులు జొన్న బాలకృష్ణ జనసేన నాయకుడు పెరుగు శివ ఆధ్వర్యంలో మజ్జిగ డ్రింక్ ఏర్పాటు చేయడం జరిగింది అలాగే ప్రతిరోజు బట్టర్ మిల్క్ ఎండలు కారణంగా ఈ నెల రోజులు వాళ్లకి బట్టర్ మిల్క్ ఏర్పాటు చేస్తామని జొన్న బాలకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ భూపతి ఫీల్డ్ ఇంచార్జ్ సుబ్బారావు మరియు ఉపాధి హామీ స్టాఫ్ పాల్గొన్నారు.



# బిజెపియువమోర్చాఉపాధ్యక్షులుగా రాజేష్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తూర్పుగోదావరి జిల్లా బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షులుగా మల్లిపూడి రాజేష్:



తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన మల్లిపూడి రాజేష్ తూర్పుగోదావరి జిల్లా బీజేపీ యువ మోర్చ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు, గతంలో బూత్ అధ్యక్షుడుగా, శక్తి కేంద్ర ప్రముఖ, మండల ప్రధాన కార్యదర్శిగా,హర్ ఘర్ తిరంగ్ జిల్లా కన్వీనర్ గా, ఆత్మ నిర్భర్ భారత్ జిల్లా కో- కన్వీనర్, ఏక్ పేడ్ మాకే నామ్, గుర్రం జాషువా జయంతి , వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ నియోజకవర్గం కన్వీనర్ గా, అనేక ప్రోగ్రామ్స్క కన్వీనర్ ఉ కో కన్వీనర్ గా పనిచేశారు, భారతీయ జనతా పార్టీలో కష్టపడే సామాన్య కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది తెలిపారు,భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా యువ మోర్చ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్సీ సోము వీర్రాజు కి, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి కి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి కి , రాష్ట్ర బిజెపి నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ కి ,జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర కి, రాష్ట్ర యువ మోర్చ ప్రధాన కార్యదర్శి బేతిరెడ్డి ఆదిత్య కి, జిల్లా యువ మోర్చ అధ్యక్షులు పెరుమాళ్ళ పవన్ కుమార్ కి , తాళ్లపూడి మండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ కి, సహకరించిన ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు . పలువురు బిజెపి నాయకులు రాజేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

# పాడైనా పైడిమెట్ట ప్రాథమిక పాఠశాలను తిరిగి పునః నిర్మించాలి కొప్పాక జవహర్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లోని ప్రక్కిలంక పంచాయతీ లోని పైడిమెట్ట గ్రామం నందు 1983 సంవత్సరం లో నిర్మించినట్టు వంటి మండల ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. వర్షం వస్తే స్లాబ్ పై నుండి నీరు క్లాస్ రూమ్ గదిలోకి కారుతుంది. స్కూల్ గ్రౌండ్ నుండి పల్లపు ప్రాంతంలో ఉన్న క్లాస్ రూములు నీటితో మునిగిపోతున్నాయి. స్కూల్ వినియోగంలో లేక పోవుట వల్లన స్కూల్ బిల్డింగ్ నిండా మొక్కలు, పొదలు తో నిండిపోయింది. పాములు, విషపు జీవులు స్కూల్ ప్రాంతం నిండా పాకు చున్నవి. చదువు కొంటున్న పిల్లలు ప్రమాదం అంచున బిక్కు బిక్కు మంటూ ఉంటున్నారు. ఈ రోజులలో చదువు కొంటున్న విద్యార్థుల కొరకు ప్రభుత్వం మంచి సౌకర్యంలు కల్పిస్తుంది. పైడిమెట్ట గ్రామ పిల్లల చదువులు కొరకు ప్రభుత్వం మంచి సౌకర్యాలుతో అభివృద్ధి పరిస్తే పిల్లలు మంచి నాణ్యమైన విద్యను అభ్యసిస్తారు. కావున పైడిమెట్ట గ్రామం లోని ఎంపీపీ స్కూల్ ను సర్వశిక్ష అభియాన్ నిధులు ద్వారా తిరిగి పునః నిర్మించాలని లేదా దానిని పూర్తిగా నేలమట్టం చేసి పిల్లలు ఆడుకునుటకు ప్లే గ్రౌండ్ గా మార్పించాలని శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ని పైడిమెట్ట గ్రామ నాయకులు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ కోరడమైనది.



# ఇసుక గుట్టలే..గుట్టలు. స్టాక్ అక్రమమా? సక్రమమా?





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తూర్పు గోదావరి జిల్లా లో గోధావరి తీరం లో గల ఇసుకకి ఇతర రాష్ట్రాల్లో సైతం బోలెడంత డిమాండ్. అందుకే ఇసుక తరలించేందుకు రేయింబగళ్లు ఎన్నో మార్గాలు కోసం అన్వేషణ చేసి కొత్త కొత్త మార్గాలు వెతుకుతుంటారు ఇసుక రీచ్ నిర్వాహకులు. జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గం లోని తాళ్లపూడి మండలం ఇసుకను తవ్వి బంగారంగా మార్చాలనుకునే మండలాల్లో ఒకటి. తాళ్లపూడి మండలం లోని వేగేశ్వరపురం, తాళ్లపూడి, ప్రక్కిలంక గ్రామాల్లో గోదావరి తీరం లో వరుస రీచ్ లు నడుస్తున్నాయి. బోట్ మెన్ సొసైటీ లు నిర్వహించే రీచ్ లలో కూలీలుతో, పడవలతో నడపాలంటే ధర గిట్టుబాటు కాక అక్రమ మార్గం లేకుంటే వీరి తరం కానందున రెండో దారిలో ఇసుకను తవ్వి తెస్తున్నారు. ప్రతి రీచ్ నిర్వాహకులకు ఒకటే ఆశ. ఎక్కువ డబ్బు సంపాదించాలి అంటే ఇసుక అమ్మకాలు మాటేలా వున్నా, స్టాక్ పర్మిషన్స్ లేకున్నా సరే, స్టాక్ పెట్టుకోవటం ద్వారా, డిమాండ్ వచ్చినప్పుడు అమ్ముకోవలన్న ఆలోచన చేస్తున్నారు. నిబంధనలు గాలికి వదిలి వేసి రీచ్ లన్నింటి లోను ఇసుక గుట్టలు గుట్టలుగా పెంచుకుంటూ పోతున్నారు. గుట్టలు కొండల పేరుకుపోతోంది. కానీ, ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ఆదాయం మాత్రం 'దారి' తప్పుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "అసలు ఈ ఇసుక గుట్టలు అక్రమమా? సక్రమమా?" అంటూ సామాన్య ప్రజలు ముక్కున వేలేసు కుంటున్నారు. ఎక్కడ చూసినా అనుమతులు లేని నిల్వ కేంద్రాలే దర్శనమిస్తున్నాయి. అమ్మకాలు సాగడం లేదనే సాకుతో కొందరు నిర్వాహకులు తెరవెనుక భారీ దందాకు తెరలేపినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో స్పష్టమవుతోంది. ?మాటలకూ, చేతలకూ పొంతన ఏది? ?రాంపుల నిర్వహణ, ఇసుక తవ్వకాలు, నిల్వల విషయంలో అధికారుల ప్రకటనలకు, వాస్తవాలకు ఎక్కడా పొంతన కనిపించడం లేదు. అనుమతి ఉన్న స్టాక్ పాయింట్లు ఎన్ని? అనుమతి లేనివి ఎన్ని? అనే ప్రశ్నలకు అధికారుల వద్ద స్పష్టమైన సమాధానం కరువైంది. ప్రతీ రాంపు వద్ద ఇసుకను భారీ గుట్టలుగా పోస్తున్నారు. "ఈ నిల్వలకు అనుమతులు ఉన్నాయా?" అని ప్రశ్నిస్తే.. సమాధానం దాటవేయడం అధికారులకే చెల్లింది. ?లెక్కల్లేని నిల్వలు.. 'స్టాక్' మాయాజాలం!?నిర్వాహకులు తవ్వుతున్న ఇసుక ఎంత? దాన్ని ఏ రికార్డుల్లో నమోదు చేస్తున్నారు? స్టాక్ పాయింట్లలో ఎంత నిల్వ ఉందో చూపించే ఖచ్చితమైన లెక్కలు పాలకుల వద్ద గానీ, అధికారుల వద్ద గానీ లేకపోవడం గమనార్హం. ఒకవైపు మార్కెట్లో ఇసుక అమ్మకాలు లేవని, డిమాండ్ తగ్గిందని నిర్వాహకులు నమ్మబలుకుతున్నారు. మరి అమ్మకాలే లేనప్పుడు, ప్రతీ రాంపు వద్ద అంతకంతకూ పెరిగిపోతున్న ఇసుక గుట్టల వెనుక మర్మమేంటనేది బహిరంగ రహస్యం. ?లాభార్జనే ధ్యేయం గా 'గిట్టుబాటు' సాకుతో అక్రమ మార్గాలు చేపడుతున్నారన్నది నగ్న సత్యం. ?ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మితే తమకు గిట్టుబాటు కావడం లేదనే సాకును కొందరు నిర్వాహకులు తెరపైకి తెస్తున్నారు. అధికారికంగా అమ్మకాలు లేవని చూపిస్తూనే, రాత్రి వేళల్లో అక్రమ మార్గాల్లో పొరుగు జిల్లాలకు, ఇతర ప్రాంతాలకు అధిక ధరలకు ఇసుకను తరలిస్తూ లాభాల వేటలో పడ్డారు. సామాన్యుడికి ఇసుక దొరకడం గగనమవుతుంటే, బ్లాక్ మార్కెట్లో మాత్రం అడిగినంత ఇసుక లభిస్తుండటం ఈ దందాకు అద్దం పడుతోంది. లాభార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ వ్యవహారంలో కొందరు కీలక సూత్రధారులుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ?నిమ్మకు నీరెత్తినట్లు ఇరిగేషన్ శాఖ! వ్యవహారం సాగుతోంది.?నదీ పరివాహక ప్రాంతాల్లో నిబంధనల ప్రకారం ఇసుక రీచ్ ల నిర్వహణ జరుగుతున్నాయా లేదా అని పర్యవేక్షించాల్సిన ఇరిగేషన్ (జలవనరుల) శాఖ ఆధికారుల జాడ మచ్చికైనా కనబడదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ నిల్వలు, నిబంధనల ఉల్లంఘనలపై ఇరిగేషన్ శాఖ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం వెనుక పెద్దల హస్తం ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. ?ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, రాంపుల వద్ద ఉన్న ఇసుక గుట్టలపై సమగ్ర విచారణ జరపాలని, లెక్క తేలని నిల్వలను సీజ్ చేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# దేవదాయ శాఖ మంత్రిని కలిసి న అల్లూరి విక్రమాదిత్య

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని టిడిపి యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య మర్యాదపూర్వ కలిసి ధన్యవాదాలు తెలిపారు. తాళ్లపూడి మండలంలోని తన స్వగ్రామం అన్నదేవరపేట లో గల శ్రీ సీతారామస్వామి ఆలయ పునర్నిర్మాణం చేపట్టేందుకు దేవాదాయ ధర్మదాయ శాఖ నుండి వ 80 లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా యువ నాయకులు విక్రమాదిత్య సంబంధిత మంత్రి ఆనం ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తో అన్నదేవరపేటలో గల వివిధ దేవాలయాల అభివృద్ధికి కూడా సహకరించాలని మంత్రిని విక్రమాదిత్య కోరారు. మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించారని రానున్న పుష్కరాలకు దేవాలయాలతో పాటు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీతారామస్వామి ఆలయ అర్చకులు పెద్దింటి శ్యామ్, పెద్దింటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# అనాధాశ్రమంలో పునీత్ పవన్ పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి అందులు,దివ్యాంగుల మధ్యలో జోడాల పునీత్ పవన్ పుట్టినరోజు వేడుకలు ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్, రమాదేవి దంపతులు సమాజానికి పలు సేవకార్యక్రమాలు చేస్తూవుంటారు. తమ కుటుంబ సభ్యుల ప్రతి ఒక్కరి పుట్టినరోజు వేడుకలను అనాధాశ్రమాలు పేదవారి మధ్యలో జరుపుకుంటూ అనేక మందికి ఆదర్శవంతంగా నిలుస్తున్నారు. వారి పెద్ద కుమారుడైన పునీత్ పవన్ పుట్టినరోజు వేడుకలను దొమ్మేరు గ్రామం లోని అక్కాబత్తుల జాన్ ఆధ్వర్యంలో నడుపబడుచున్న ఆదరణ అందుల వికలాంగుల అనాధాశ్రమంలో ఉన్న అందులు, దివ్యాంగులకు నిత్యావసరవస్తువల్ని జోడాల వెంకట్ వారి కుటుంబ సభ్యులు, దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, రాజీవ్, కిషోర్ లు పాల్గొన్నారు



# ఎక్కడో చికిత్స.. ఇక్కడ ప్రచారం ఎందుకు.

వైద్య ప్రకటనలతో వ్యాపారం..

కరీంనగర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం వద్దు..

యశోద హాస్పిటల్ తీరుపై విమర్శలు .

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల ప్రచార పర్వం హద్దులు దాటుతోందని, సామాన్య ప్రజలను మభ్యపెట్టేలా కొన్ని సంస్థలు వ్యవహరిస్తున్నాయని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చికిత్స ఎక్కడో జరిగితే, దానికి సంబంధించి కరీంనగర్లో అతిగా ప్రచారం చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని అంటున్నారు. యశోద హాస్పిటల్ తీరును ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .పెయిడ్ బ్యాచ్లతో భజన..కొన్ని ఆసుపత్రులు 'పెయిడ్ బ్యాచ్'లను ఏర్పాటు చేసుకుని, భారీగా నిధులు వెచ్చించి వార్తలు రాయిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ప్రజలు ఆరోపించారు. "కరీంనగర్ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, లేనిపోని హడావుడి చేస్తూ తమ వ్యాపారాన్ని పెంచుకోవాలని చూడటం అమానుషం. ఎక్కడో హైదరాబాద్లో చికిత్స పొందితే, ఇక్కడ విలేకరుల సమావేశాలు పెట్టి గొప్పలు చెప్పుకోవడం ప్రజలను ఎర వేయడమే" అని విమర్శలు వస్తున్నాయి . ఇటువంటి 'భజన బ్యాచ్'ల తతంగాన్ని అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.ఐఎంఏ బాధ్యత వహించాలి..జిల్లాలో జరుగుతున్న ఈ వింత చేష్టలపై కరీంనగర్ ఐఎంఏ పూర్తి బాధ్యత, వైద్య వృత్తిలోని నైతిక విలువలను కాపాడాల్సిన ఐఎంఏ, ఇలాంటి ప్రచారాలపై మౌనంగా ఉండటం సరికాదు. ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్న కరీంనగర్ యశోద ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సామాన్య ప్రజల ఆరోగ్యం మరియు జేబులతో ఆడుకునే ఇటువంటి ధోరణులను సహించేది లేదని ప్రజలు కోరుకుంటున్నారు.



# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ల సందర్శన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతును రాజు చేద్దాం అని మాటల్లో చెప్పడమే తప్ప రైతుల కష్టాలను పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండిపడ్డారు మొన్నటి వరకు కూడా రైస్ మిల్లుల సందర్శన అని లారీలు రెడీ పెట్టినమని పేపర్ ప్రకటనలు ప్రెస్ ప్రకటనలు ఇచ్చిన అధికారులు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ వైపు గత 15 రోజుల నుంచి ఇక్కడ రైతులు వడ్లు ఆరబోసుకుంటూ ఎదురుచూస్తున్నది కనిపించట్లేదని అన్నారు వెంటనే ఇక్కడ ఉన్న వడ్లకు సరిపడా లారీలను కూలీలను ఏర్పాటు చేసి లోడింగ్ చేపియాలని అన్నారు అలాగే ఒక్కొక్క రైస్ మిల్ వద్ద అన్ లోడింగ్ లో ఉన్న లారీలను అన్లోడ్ చేపించి రైతులకు మేలు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు నాయకులు రేగుల శ్రీకాంత్ రేగుల మల్లికార్జున్ కట్కం శ్రీనివాస్ మాటాడుతూ ప్రభుత్వం వెంటనే లారీలను ఏర్పాటు చేసి కొనుకోలు చేయాలని ఫోటోలకు పోజులు ఇస్తూ జిల్లా వ్యాప్తంగా 234 ఐకెపి సెంటర్లు ప్రారంభించిన ఫోజులకు మాత్రమే అన్నట్లు ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ నాయకుల గుడిసె మనోజ్ పిన్నింటి హనుమన్లు ఆకుల దాము అన్నం నరసయ్య రేనీ కింద అశోక్ వాసం మల్లేశం బుర్ర మనీష్ తదితరుల పాల్గొన్నారు.





# రాంపూర్ గ్రామంలో ఘనంగా బారెడు పోచమ్మ పండగ

**కోటగిరి, మే 15, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలం లోని రాంపూర్ గ్రామంలో బారెడు పోచమ్మ పండగ శుక్రవారం రోజు స్థానిక సర్పంచ్ శాంకి భాయి శంకర్, తాటికొండ సురేష్ గౌడ్, వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు బోనం ఎత్తుకొని భార్యల పోచమ్మ గుడి వరకు తీసుకువెళ్లి ఆలయం ముందు ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ముక్కులను తీర్చుకున్నామని గ్రామస్తులు తెలిపారు ఈ పండగను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ ఆర్డిఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ సీనియర్ నాయకులు పిన్నింటి హన్మాండ్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వేములవాడ వేములవాడ ఆర్డిఓ కెఎస్బి కుమారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు పిన్నింటి హన్మాండ్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి రాజన్న ఫోటో ప్రసాదం అందజేశారు మరియు తదితర అంశాలపై మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.



# బీసీ హాస్టల్ విద్యార్థికి ప్రభుత్వ ప్రోత్సాహకం ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన వేములవాడ విద్యార్థి సృజన్‌కు రూ.10 వేల నగదు






**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన విద్యార్థి వెల్దండి సృజన్ విద్యలో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని అందుకొని స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాడు. వెల్దండి సదానందం, భవాని దంపతుల మూడవ సంతానమైన సృజన్ హైదరాబాద్‌లోని బీసీ సంక్షేమ హాస్టల్లో ఉంటూ ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నాడు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో 477 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి అయినప్పటికీ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం విశేషంగా నిలిచాడు. అత్యధిక మార్కులు సాధించిన బీసీ హాస్టల్ విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సృజన్‌కు రూ. 10,000 నగదు పారితోషికంతో పాటు ప్రశంసా పత్రాన్ని కూడా అందజేసింది. హైదరాబాద్ లో కలెక్టర్ ప్రియాంక చేతుల మీదుగా ఈ ప్రోత్సాహకాన్ని స్వీకరించడం కుటుంబ సభ్యులకు ఆనందాన్ని కలిగించింది. సృజన్ కుటుంబం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. సదానందం, భవాని దంపతులకు ముగ్గురు సంతానం ఉండగా, పెద్ద కుమార్తె హరిణి న్యాయ విద్యను అభ్యసిస్తోంది. రెండవ కుమారుడు డిగ్రీ చదువుతుండగా, మూడవ సంతానమైన సృజన్ ఇంటర్‌లో ప్రతిభ కనబరిచి కుటుంబానికి మరింత గౌరవాన్ని తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బంధువులు మరియు స్థానికులు సృజన్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివితే నిరుపేద కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సృజన్ నిరూపించాడని వారు అభిప్రాయపడ్డారు.

# కోనరావుపేట బ్రాంచ్ లైబ్రరీలో గ్రంధాలయ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక విద్య వారోత్సవాలు కోనరావుపేట బ్రాంచ్ లైబ్రరీలో గ్రంధాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా సీనియర్ పాత్రికేయులు బాగా రెడ్డి, పాఠకులు ధర్మయ్య, శైలజ ప్రవళిక ,సంధ్య, అనిల్, దిలీప్ విఠల్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రంధాలయ లైబ్రేరియన్ ఆకునూరి కవిత, శంకరవ్వ తదితరులు పాల్గొని విజయవంతం చేసినరని గ్రంధాలయ లైబ్రేరియన్ ఆకునూరి కవిత తెలిపారు




# భారాస నిర్లక్ష్యంతో అంపశయ్య మీద సింగరేణి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్ తో పాటుగా కార్మికుల హక్కుల కోసం విరామం లేకుండా నిరంతరం పాటుపడుతున్న సింగరేణి శ్రమశక్తి అవార్డ్ గ్రహీతలు పుల్లూరి లక్ష్మణ్, ఏడుకోల పవన్ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులను, అలాగే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులను ప్రశ్నించారు. గురువారం ఉదయం మందమర్రి ఏరియా లోని కేకే 5 గని పై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేకానంద కార్మికులతో కలిసి గని లోపల పని స్థలాల వద్దకు వెళ్ళి కార్మికుల స్థితిగతులు తెలుసుకుంటున్న సమయంలో మంత్రి వివేక్ పై టీ.బీ.జీ.కె.ఎస్, బి.ఆర్.ఎస్ నాయకులు సమష్టిగా వచ్చి ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో నూతన బొగ్గు గనులను ఎందుకు తేలేదని ప్రశ్నించారు. లక్ష మంది ఉన్న కార్మికులను 39 వేల మందికి తీసుకువచ్చింది టీబీజీకేఎస్, బిఆర్ఎస్ కాదా అని విమర్శించారు. ఓపెన్ కాస్ట్ లు వద్దు అండర్ గ్రౌండ్ మైన్ లు ముద్దు అనే నినాదంతో కార్మికులను మోసం చేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కదా అని అన్నారు. సింగరేణి మనుగడ లక్ష్యంగా మంత్రి వివేక్ ప్రత్యేక దృష్టి, ప్రణాళికలతో ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆకారం రమేష్, గొపతి బనేష్, జమిల్, హఫీజ్, శనిగరపు సాగర్, నిరటి వెంకటేష్, సొతుకు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు..



# పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం దారుణం

## వెంటనే పెంచిన ధరలు తగ్గించాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



బి ఆర్ ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యపేద, మధ్య తరగతి ప్రజలు, సామాన్యులు, చిరు ఉద్యోగులపై తీవ్ర ప్రభావంసామాన్యుల నడ్డి విరిచేలా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారు.మోడీ అచ్చే దిన్ అని చెప్పి అన్ని ధరలు పెంచుతున్నారుధరల నియంత్రణ లో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం..ఇంకా పొదుపు మంత్రం చెప్పడం విడ్డూరంగా ఉంది..ఇప్పటికే పచ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో నిత్యవసర వస్తువుల ధరలు రెట్టింపు అయ్యాయి..ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియడం తో నే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు..కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ 12 ఏళ్ల పాలనలో అన్నింట విఫలమయ్యారు.ఇప్పటికైనా పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు..లేనియెడల ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిరసనలు చేస్తాం అని తెలిపారు.

# టీజీఎస్‌సీపీసీఆర్ చైర్‌పర్సన్, సభ్యుల శ్రీ భీమేశ్వర స్వామివారి దర్శనం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్‌పర్సన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన వందన గౌడ్ శ్రీమతి బండి అపర్ణ శ్రీవచన్ కుమార్ రెడ్డి గోగుల సరిత ప్రేమలత అగర్వాల్ పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర్ శర్మ గారు వారికి లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ వి.వెంకట ప్రసాద్ ఆలయ ఉద్యోగులు మరియు వేద పండితులు పాల్గొన్నారు





## వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు కృతజ్ఞతలు తెలిపిన.

### వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నందుకు గాను 2026 సంవత్సరం లూసియానా యూనివర్సిటీ (అమెరికా) హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రకటించినందుకు శుక్రవారం వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ సమ్మయ్య వృత్తి రీత్యా నెక్కొండ మండల పశు వైద్యం గోపాలమిత్ర గా పని చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా ఏ ఒక్కరి దగ్గర ఏమీ ఆశించకుండా తన సొంత డబ్బులు ఖర్చుపెట్టి మొక్కలను కొనుగోలు చేసే మండల వ్యాప్తంగా మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించబడిన మొక్కలు మండలంలో మహా వృక్షాలుగా ఎదిగి అటు మానవాళికి ఇటు పక్షులకు, జంతువులకు గాలి, నీడ, ఆహారం అందిస్తుండడం గమనార్హం అని అన్నారు. రానున్న భవిష్యత్తు తరాల కోసం పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న సమ్మయ్య సేవలను గుర్తించి 2026 సంవత్సరం కు గాను లూసియానా యూనివర్సిటీ (అమెరికా) వారు హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రకటించడం తెలిసి అవార్డు అందుకుంటున్న సమ్మయ్య ను నెక్కొండ మండల కేంద్రంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డుకు ఎన్నిక కావడంతో నెక్కొండ మండలంతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా సమ్మయ్య అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన సమ్మయ్య పలు సామాజిక కార్యక్రమాలతో గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవడం గ్రామానికి గర్వకారణం అని డ్యాగల శ్రీనివాస్ కొనియాడారు.



# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను ఉపసంహరించాలి.

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కేంద్ర మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలతో ప్రజలపై మోయలేని భారాలు పెరుగుతున్నాయని, పేద మధ్యతరగతి ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్న తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను ఉపసంహరించాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. శుక్రవారం నర్సంపేట లోని పార్టీ కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పొదుపు చర్యలు పాటించాలని చెప్తూనే మోడీ ప్రభుత్వం గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నల్లధనాన్ని వెలికి తీస్తామని పేదలకు 15 లక్షల రూపాయలు పంచుతామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ధరలు దించుతామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆచరణలో అందుకు విరుద్ధంగా పాలన కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. యుద్ధాలను ప్రేరేపించే అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలుకుతూ ప్రపంచ అశాంతికి కారణం అవుతున్నారని ప్రపంచంలో అత్యంత జనాభా కలిగిన మన దేశానికి తీవ్రమైన హాని కలిగిస్తూ ప్రజా ప్రయోజనాల కన్నా ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే మిన్నగా ఉడిగం చేస్తున్నారని ఈ క్రమంలో ధరలు పెరగవని ఎంతో ప్రచార ఆర్భాటం చేసిన మోడీ ప్రభుత్వం ఉన్నఫలంగా గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి మోయలేని భారాన్ని వేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధరల పెంపుతో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి నూటికి 70 శాతం మంది ప్రజలు కనీస అవసరాలు సరిగా తీర్చుకోలేని స్థితికి నెట్టి వేయబడతారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు పెరిగిన ధరలను నిరసిస్తూ ఎక్కడికి అక్కడ నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు వంగల రాగసుధ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం కలగొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే సహించేది లేదు.

### ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాలతో మామూనూర్ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లకు శుక్రవారం మామూనూర్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఈస్ట్ జోన్ డీసీపీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ రౌడీ షీటర్ల ను హెచ్చరిస్తూ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లు మరియు నేరప్రవర్తన కలిగిన వ్యక్తులు చట్టబద్ధంగా, సమాజానికి హాని కలగకుండా ప్రవర్తించాలని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, గొడవలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని. చట్టాలను గౌరవిస్తూ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అనుమానాస్పద కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే పనులు, మద్యం, జూదం, అక్రమ వసూళ్లు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనరాదని స్పష్టం చేశారు. తమ పరిసరాల్లో ఎటువంటి నేర సంఘటన జరిగినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమాజంలో మంచిగా జీవిస్తూ ఉపాధి పొందేందుకు ప్రయత్నించాలని, ఫోన్ నంబర్, చిరునామా లేదా ఇతర వ్యక్తిగత వివరాల్లో మార్పులు వచ్చినప్పుడు వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకుని చట్టానికి లోబడి జీవిస్తే సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవచ్చని, లేకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని డీసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మామూనూర్ ఏసీపీ వెంకటేష్, మామూనూర్, గీసుగొండ, ఏనుమాముల ఇన్స్ స్పెక్టర్లు శ్రీనివాస్ యాదవ్, విశ్వేశ్వర్, సురేష్ సంగెం ఎస్.ఐ వంశీ కృష్ణ పాల్గొన్నారు.





## ఎన్నికల్లో మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు.

### ఉద్యమకారుల హామీలను వెంటనే నెరవేర్చాలి.

### వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగం కారులకు 250 గజములు ఇంటి స్థలము ప్రతి నెలకు 25 వేల రూపాయల పెన్షన్స్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా ఈనెల 19వ తారీఖున కరీమాబాదులోని చెట్లోళ్ల గడ్డ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టుతామని వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమ కారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి అన్నారు గురువారం రోజున కరీమాబాదులోని ఎస్కే గౌడ్ కళాభవన్లో తెలంగాణ ఉద్యమకారుల సమావేశమునకు కన్వీనర్ మరుపల్ల రవి అధ్యక్షత వహించి మాట్లాడినాడు నేటి రాష్ట్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని ఆయన అన్నారు అసలు ఉద్యమకారులు ఎవరో ఇంతవరకు ప్రభుత్వం గుర్తించలేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఉద్యమకారుల వివరాలను అడిగినారే కానీ ఇంతవరకు ఏ ఒక్క దరఖాస్తును పరిశీలించలేదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలము ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్ అమలు జరుపుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగు చొరవ చూపాలని ఉద్యమంలో మరణించిన ఉద్యమకారుల కుటుంబంలో ఏ ఒక్కరికైనా పథకాలు వర్తించాలని ఉద్యమ సమయంలో కేసులు కానీ ఉద్యమకారులను పోలీస్ శాఖ ద్వారా గుర్తించి వారిని కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కరీంనగర్ మరుపల్ల రవి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సిద్ధం రాజు, శంకేషి లింగమూర్తి, మేకల ఎల్లయ్య, అంకం దేవానంద్, పరికిపండ్ల ఈశ్వరయ్య, గుండు సదానందం, సోమ మధుకర్,మాడిశెట్టి రాజకుమార్, భౌరిశెట్టి సదానందం,ఆవునూరు లక్ష్మి, కొడిపాక రమాదేవి, పల్లకొండ యాకలక్ష్మీ, చిదురాలసుజాత, కొండపాక లక్ష్మి,సోమ ఉపేంద్ర లు ఉన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మనవడి ఊయల వేడుకలో పాల్గొన్న.

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి.

### డాక్టర్ వన్నాల వెంకటరమణ దంపతులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హైదరాబాద్ లోనీ నార్సింగ్ లో వేసేళ్ల మెడోస్, క్లబ్ హౌస్ లో జరిగిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మనవడి నారపరాజు వైష్ణవ్ కార్తికేయ ఊయల వేడుక (జ=ూణూజు జజు=మీూచీ) లో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దంపతులు డాక్టర్ వన్నాల పావని - డాక్టర్ వన్నాల వెంకటరమణ వారి కుమారుడు జతిన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి విచ్చేసిన రాజ్య సభ సభ్యులు కోవా లక్ష్మణ్ ని, శాసనసభ్యులు పాయల్ శంకర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ వన్నాల దంపతులు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధులు ణతీ సమత , అభిషేక్ , ణతీ. ఆనంద్ ,, మీడియా ప్యానెలిస్ట్ హైందవి రెడ్డి , స్వాతి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.





## ఒప్పంద కార్మికుల కారుణ్య నియామకాల దరఖాస్తుల పరిశీలన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఒప్పంద కార్మికుల కారుణ్య నియామకాల కమిటీ సమావేశం అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ అధ్యక్షతన బల్దియా ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కారుణ్య నియామకాల కోసం వచ్చిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. మొత్తం 42 దరఖాస్తులను పరిశీలించగా, అందులో 34 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన దరఖాస్తులు వివిధ కారణాల వల్ల తిరస్కరించబడినట్లు వెల్లడించారు. అర్హులైన అభ్యర్థుల వివరాలను సంబంధిత నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తిసుకొనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, సీహెచ్‌వో రమేష్, ఈఈ మహేందర్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, హెచ్ ఓ లాక్ష్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ 2కు కొమ్ము గట్టయ్య

### - అభినందించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్

పెద్దపల్లిప్రతినిధి,నీలగిరి వార్త

వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్-1ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణ సాధించి,వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్-2కి అర్హత సాధించిన కొమ్ము గట్టయ్యను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి 6 వరకు బెంగళూరులో నిర్వహించిన వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవల్ -1లో ఉత్తీర్ణత సాధించి లెవల్ -2కు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గట్టయ్యను సంవత్సరంలో ఎల్ఐసి సంస్థలో ఉద్యోగం పొందానని, పెద్దపెల్లి జిల్లా ఏర్పడిన నుండి పెద్దపెల్లి జిల్లా అథ్లెటిక్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందిస్తున్నానని పేర్కొన్నారు. జిల్లాలో అథ్లెటిక్స్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, రాబోయే రోజుల్లో జిల్లా, రాష్ట్రం నుండి జాతీయ,అంతర్జాతీయ క్రీడాకారులు తయారు చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్-1 పూర్తి చేసిన తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# టీజేఏసీ నాయకులు ముందస్తు అరెస్ట్.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

నేలకొండపల్లి మండలం చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం కు తరలివెళ్తున్న తెలంగాణ "జేఏసీ నాయకులను స్థానిక పోలీసులు ముందుస్తు అరెస్ట్ చేశారు. తమ న్యాయమైన కోర్కెలను వెంటనే అమలు చేయాలని కోరుతూ శుక్రవారం తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కి తరలివెళ్లకుండా స్థానిక పోలీసులు మండలం లోని జేఏసీ నాయకులను ముందస్తు అరెస్ట్ లు చేశారు. ఈ సందర్భంగా టీజేఏసీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాము చేసిన త్యాగాలను గుర్తించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మార్లు డిమాండ్ల ను పరిష్కరించాలని ఉద్యమాలు చేపట్టినప్పటికీ నేటి వరకు అమలు చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని గ్రహించాలని సూచించారు. ఎన్ని ఇబ్బందులు 'పెట్టినా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తీగ రాములు, మేకల వెంకటేశ్వర్లు, మందపాటి వెంకటేశ్వర్లు, బీ.రామనాధం, చిన్న యాకయ్య, గుగులోత్ ఆంజనేయులు, యం.శ్రీనివాసరావు, వడ్డె జగన్ తదితరులు ఉన్నారు.




# ప్రజా దర్బార్ దరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో పరిశీలన పంట పోలాల వద్దనే వెరిఫికేషన్ చేస్తున్న అధికారులు.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మే 15..**

నేలకొండపల్లి మండలం ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోరకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చోరవ తో నిర్వహించిన ప్రజా దర్బార్ దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. । × మండలం లోని రాయగూడెం, బోదులబండ, గువ్వలగూడెం క్లస్టర్స్ లో నిర్వహించిన ప్రజాదర్బార్ కు రెవిన్యూ కు సంబంధించిన వివిధ సమస్యల పై మొత్తం 714 దరఖాస్తులు అందాయి. వాటిలో సైదాబైనామా, పాసు బుక్, పేర్లు మార్పు ఇతరత సమస్యల పై రైతులు అందించారు. వీటిని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశారు. గ్రామాల వారీగా రెవిన్యూ ధరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నారు. శుక్రవారం మండలం లోని వివిధ గ్రామాలల జరుగుతున్న పరిశీలన కార్యక్రమం ను తహశీల్దార్ పర్యవేక్షించారు. గ్రామ పంచాయతీ అధికారులు దరఖాస్తు చేసుకున్న "రైతుల పంట పొలాల వద్ద కు వెళ్లి పరిశీలించారు. పరిసర ప్రాంతాలలోని రైతులతో పంచనామా నిర్వహిస్తున్నారు. డాక్యుమెంట్స్ ..విస్తీరణం రికార్డుల ప్రకారం ఉందా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాంప్రసాద్ మాట్లాడారు... దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిశీలించి సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవికుమార్, ఆయా జీపీవో లు ఉన్నారు.




# 20న మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వండి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి

## తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చేపట్టిన దేశ వ్యాప్త బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు డాక్టర్ గీసూలాల్ జైన్ తెలిపారు. మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వాలని, పార్లమెంట్ లో తమ సమస్యను ప్రస్తావించి పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ శుక్రవారం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. కెమిస్ట్స్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ మేనేజింగ్ డైరెక్టర్ శోభనారెడ్డి తో మాట్లాడి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నగరం లోని మెడికల్ షాపులను మూసివేసి బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇ-ఫార్మసీ, ధరల సమస్యను పరిష్కరించి, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్, సంజయ్ కుమార్ మోడీ, ఆనంద్ కుమార్ గౌడ్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు వన్నాల విజయ (జయక్క) జ్ఞాపకార్థం.

## సమైక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో. డాక్టర్ పొన్నాల వెంకటరమణ చలివేంద్రం ఏర్పాటు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కీ"శే" వన్నాల విజయ(జయ క్క) జ్ఞాపకార్థం వన్నాల అరవిందు కుమార్ స్థాపించిన సమైక్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా: వన్నాల వెంకటరమణ గత ఆరు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని నిత్యం వివిధ గ్రామాల నుండి వరంగల్ మహా నగరానికి వచ్చే ప్రయాణికులకు, బాటసారిలకు, వాహనదారుల దాహాన్ని తీర్చుడం కొరకు వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాశిబుగ్గ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు అపురూప రజినేష్ ఆధ్వర్యంలో వరంగల్ ఇంతేజర్ గంజ్ ఎస్సై రోహిత్ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. మీరు మాట్లాడుతూ ఈ జల దానం అనేది ఒక మంచి బృహత్ కార్యక్రమం, అన్ని దానాల కెల్లా జలదానం చాలా గొప్పది. ఎంతో ఎంతోమంది దాహం తీర్చడానికి ఏర్పాటుచేసిన ఈ వన్నల అరవింద్ కుమార్ సమైక్య ఫౌండేషన్ రాబోయే రోజులలో అనేక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలని, వారికి ఆ భగవంతుని ఆశీర్వచనాలు కలగాలని వారు ఆకాంక్షించడం జరిగింది. ఈ ఫౌండేషన్ వృద్ధులకు ప్రతినెల బియ్యం పంచడం, వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందించడం, పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థిని, విద్యార్థులకు తల్లిదండ్రులకు భారం కాకుండా పరీక్ష సామాగ్రిని అందించడం. అనారోగ్యానికి గురైన పేద కుటుంబానికి వైద్య ఖర్చులకు సహాయం అందించడం, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పై చదువుల కొరకు ఆర్థిక సహాయాన్ని అందించడం. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ జలదానంలో భాగంగా మట్టెవాడ ట్రాఫిక్ ఎస్ఐ విజయకుమార్ వందమందికి మజ్జిగ ప్యాకెట్లను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంతం సంగీత్ , ముంద్రాతి వెంకటేశ్వర్లు , అల్లి అజయ్ , మాచర్ల ప్రభాకర్ , పాసికంటి రాజేంద్రప్రసాద్ గారు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.




# వరంగల్ నగరంలోని అబ్బని కుంట బస్తీలో అట్టహాసంగా.






## గణపతి దేవా హిందూ మహా సమ్మేళనం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

స్థానిక అబ్బనీకుంట బస్తి లోని, సాయంత్రం అంగరంగ వైభవముగా ఆసాంతం ఆధ్యాత్మిక వాతావరణములో జరిగినది, సాంస్కృతిక కార్యక్రమములు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా పూజ్య బ్రహ్మ శ్రీ జ్ఞానచైతన్యానంద స్వామీజీ విచ్చేసి తన హిందువులు అందరూ ఐక్యం కావలసిన సమయం అసన్నమైనదని అమూల్యమైన ధర్మ సందేశాన్ని యిచ్చినారు, ముఖ్య వక్త గా =ూ తెలంగాణ ప్రాంత కార్యావహ ఆదరణీయ శ్రీ కాచం రమేష్ మహిళా వక్త గా పాకాల తనూజ ,=.ం.ం వరంగల్ మహా నగర సంఘ చాలక్ డాక్టర్ బందెల మోహన్ , కాశీబుగ్గ నగర సంఘ చాలక చామర్తి ప్రభాకర్ , వరంగల్ విభాగ్ కార్యావాహ గద్దె రమేష్ గారు, వరంగల్ మహా నగర కార్యవాహ పృథ్వి, సహకార్యవాహ వీరలింగం, కాశిబుగ్గ నగర కార్యవాహ తౌటం తిరుమల్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు, కార్యక్రమము అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమములు ఈ కార్యక్రమములో గణపతి దేవా హిందూ మహా సమ్మేళనం సమితి అద్యక్షులు మామీడాల రమేష్ బాబు , గౌరవ అధ్యక్షులు కొండ సత్య నారాయణ , ప్రదాన కార్యదర్శి దామరాజు బాలకృష్ణ , శివశ్రీ బోగీశ్వర శాస్త్రి, జోగు చంద్ర శేఖర్ , కుందారపు రాజేందర్ , కొంతం విద్య సాగర్ , బొడ్డు రాకేశ్ , మూడేడ్ల సతీష్ , కందుల సంపత్ , గడ్డమీది రాజేష్ , కనుకుంట్ల రంజిత్ , సూర శ్రీను, ఆమంచ జ్ఞానేశ్వర్ , గొట్టిముక్కుల మధు, గోపి, పారుపెళ్ళి సుచిత్ర, రాజేందర్ లు, ఆమంచ జ్యోతి, దుర్గా తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమమునకు వ్యాఖ్యాత గా గుండేటి దినేష్ వ్యవహరించారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న.

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును శుక్రవారం ఉదయం వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి- నీలిమ దంపతులు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ దంపతులకు ఆలయ ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, సిరివోలు శ్రీధర్ రావు, ఈ.ఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగ గోశాలలో గోవు ప్రదక్షిణ చేసి గోగ్రాసం పెట్టి ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.అనంతరం దేవాలయములో నూతనముగా నిర్మాణం జరుగుచున్న మాడవీధులలో అమ్మవారి రథ సేవ నిర్వహించుటకు తయారు చేయించుచున్న నూతన రథ నిర్మాణమునకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ రథ శిల్పి శ్రీ ప్రవీణ్ ఆచార్యకు వీలైనంత త్వరగా రథ నిర్మాణం పూర్తిచేయాలని, రథములో ఏలాంటి లోటుపాట్లు లేకుండా చేడాలని తెలిపారు.





# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుడి నడ్డి విరుస్తున్న కేంద్రం.

## సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను అడ్డగోలుగా పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మండిపడ్డారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ నెక్కొండ జీపుల అడ్డా వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.? పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం వల్ల హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిన్న వ్యాపారులపై పెను భారం పడుతుందని, తద్వారా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయనిఅంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నా, ఆ ప్రయోజనాన్ని ప్రజలకు అందించకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయంగా కేంద్రం పనిచేస్తోందని విమర్శించారు.ఇప్పటికే గ్యస్ కోరతతో ఇబ్బందులు పడుతున్న సామాన్యుడిపై పెట్రోల్ డీజిల్ ధరల రూపంలో మరో బాంబు వేశారని ధ్వజమెత్తారుపెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించి, పాత ధరలను పునరుద్ధరించాలి.పేద ప్రజలపై భారం పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి.కేంద్రం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి బుస్స రవీందర్ జిల్లా సమితి సభ్యులు తాళ్ళపల్లి జాన్ పాల్ బెజ్జంకి ఏకాంబర చారి మస్క సుధీర్ చిట్యాల సువర్ణ మనోహర్ డి.సాంబముర్తి శ్వేత విక్టోరియా మహేష్ కార్యకర్తలు జగధిష్ తోక మల్లయ్య శ్రీధర్ రాజు మరియు పాల్గొన్నారు.



## 24 సంవత్సరాల క్రితం తప్పిపోయిన తండ్రిని అప్పగించిన కామారెడ్డి పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సత్యనారాయణకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు శివశంకర్, చిన్న కుమారుడు జ్ఞాన చారి( గణేష్).సత్యనారాయణ చారి 24 సంవత్సరాల క్రితం తప్పిపోయినాడు, వీరి స్వగ్రామం పుటాన్పల్లి జోగులాంబ గద్వాల్ డిస్ట్రిక్ట్ , గురువారం రాత్రి కామారెడ్డి పోలీస్ అశోక్, హోం గార్డ్ రవి తనిఖీలో భాగంగా సత్యనారాయణ చారి దగ్గర పూర్తి వివరాలను సేకరించి కామారెడ్డి పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వగా వారు గద్వాల్ పోలీస్ స్టేషన్ సమాచారం ఇచ్చారు. గద్వాల్ పోలీస్ వారు వివరాలు తెలుసుకొని వారి గ్రామంలో విచారించి వారి గ్రామంలో తప్పిపోయిన విషయం నిజమేనని సత్యనారాయణ అని గుర్తించి కామారెడ్డికి పంపించడం జరిగింది. శుక్రవారం ఉదయం పట్టణ సిఐ నరహరి సమక్షంలో సత్యనారాయణ ని వారి కుమారులకు వారి తండ్రిని అప్పగించడం జరిగింది. ఇట్టి విషయంలో పోలీస్ కానిస్టేబుల్ అశోక్ మరియు హోంగార్డ్ రవి కి, పి సి కమలాకర్ రెడ్డి కి పట్టణ సీఐ నరహరి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంలో సత్యనారాయణ కుమారులు పట్టణ సిఐ నరహరి కి ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.





## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట హాజరైన డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష నేతలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లు అక్రమంగా ట్యాప్ చేసినట్లు వెలుగులోకి వచ్చిన ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణను వేగవంతం చేసింది.ఈ కేసులో భాగంగా కామారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేయగా, ఆయన శుక్రవారం హైదరాబాద్ కమాండ్, కంట్రోల్ టవర్స్లోని సిట్ కార్యాలయంలో హాజరయ్యారు.ఉదయం 11 గంటలకు, గంప ప్రసాద్ సిట్ ఎదుట హాజరై తమ వాంగ్మూలాన్ని ఇచ్చారు. ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు, ఫోన్ ట్యాపింగ్కు సంబంధించిన అనుమానాలు, వ్యక్తిగత సమాచారం లీక్ అంశాలపై అధికారులు ప్రశ్నలు అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు.విచారణ అనంతరం గంప ప్రసాద్ మాట్లాడుతూ,నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని సిట్ అధికారులు చెప్పే వరకు నాకు తెలియదు. ఫోన్ ట్యాపింగ్ వల్ల నా వ్యక్తిగత సమాచారం బహిరంగమై, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగింది. అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను. నా వాంగ్మూలాన్ని వారు రికార్డు చేసుకున్నారు అని తెలిపారు.గంప ప్రసాద్ వెంట సిట్ కార్యాలయానికి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్, అంకం కృష్ణారావు, పల్లె రమేష్ గౌడ్, పాత రాజు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, సుతారి రమేష్, మహమ్మద్ సలీం, కిరణ్, రవీందర్ గౌడ్, వడ్ల సురేష్, టింకు భరత్, ఎజాస్, సుఫియాన్, డేవిడ్, రింకు తదితర





కాంగ్రెస్ నాయకులు వెల్లి సంఘీభావం తెలిపారు.

## లింగంపేట్, పిట్లం పోలీసుల దాడుల్లో జూదరుల అరెస్ట్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరంగా దాడులు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు లింగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 3 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలు మరియు నగదు రూ.2,590 స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలో తిమ్మానగర్ కల్లు కాంపౌండ్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో నిర్వహించిన దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.5,350 నగదు మరియు 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రెండు ఘటనలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ జూదం అనే వ్యసనానికి బానిసైతే వ్యక్తులు అప్పుల పాలై, కుటుంబాల్లో ఆర్థిక మరియు మానసిక సమస్యలు తలెత్తి, కొన్నిసార్లు ఆత్మహత్యలకు కూడా దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. జూదం కుటుంబాల్లో అశాంతిని కలిగిస్తుందని, యువత తమ భవిష్యత్తుపై దృష్టి సారించి ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జూదం ఆడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## మిత్రుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి లో చిన్నప్పటి నుండి తమతో చదువుకొని కాని రాని లోకాలకు వెళ్లిన తమ మిత్రుడు పిప్పిరి రాకేష్ నడుము నొప్పితో బాధపడుతు మరణించడం తో 10వ తరగతి కి చెందిన 2005-06 బ్యాచ్ విద్యార్థులు పిప్పిరి రాకేష్ మరణించిన సందర్భంగా వారి అంత్యక్రియలకి రూ.45000, 75 కిలోల రైస్, మజ్జిగ ప్యాకెట్స్, కిరాణ సామాగ్రి ని ఆర్థిక సహాయం తమ స్నేహాన్ని చాటుకున్నారు. తమ చిన్ననాటి మిత్రుడు తమ నుండి దూరం కావడం బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో దీకొండ శ్రీధర్, విద్యాసాగర్,నవీన్, రెడ్డి, నరేందర్,రాజుకుమార్, సుధాకర్,షరీష్, శ్రీమాన్ శ్రీనివాస్ ,తెనుగు స్వామి, సాగర్ రెడ్డి, నరేష్, మహేష్ లు పాల్గొన్నారు.





## పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుడి నడ్డి విరుస్తున్న కేంద్రం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుకేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను అడ్డగోలుగా పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఒక ప్రకటనలో ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం వల్ల సామాన్య ప్రజల తోపాటు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిన్న, చిన్న వ్యాపారులపై పెను భారం పడుతుందని అన్నారు. పెట్రో ధరలు పెరగడం వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని అన్నారు.అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నా,అట్టి ప్రయోజనాన్ని ప్రజలకు అందించకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తున్నదని విమర్శించారు.ఇప్పటికే గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై పెట్రోల్ డీజిల్ ధరల రూపంలో మరో భారాన్ని మోపారని ఆయన ధ్వజమెత్తారు.పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించి, పాత ధరలను పునరుద్ధరించిపేద ప్రజలపై భారం పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలనీ,కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు.



## వేములవాడలో దేశవ్యాప్త మెడికల్ షాప్ల బంద్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మెడికల్ షాప్ యజమానుల సంఘం నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి...

### -వేములవాడలో బంద్ కరపత్రాల ఆవిష్కరణ




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మాట్లాడుతూ రోగులకు అవసరమైన ఔషధాలను విక్రయించే విధానంలో ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారి రైకన్నపాట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడలో దేశవ్యాప్త బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫార్మా రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై ఇప్పటికే విజ్ఞప్తులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ ఫార్మసీ విక్రయాల ద్వారా ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందని అన్నారు. ఆధునిక సాంకేతికతను అడ్డుపెట్టుకొని నకిలీ ప్రిస్క్రిప్షన్ ల ద్వారా ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని హెచ్చరించారు. వీటిపై చర్యలు తీసుకోవాలని కోరిన స్పందించడం లేదని ఆరోపించారు. కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవడమే కాకుండా, దేశంలో ఈ ఫార్మసీ విధానాన్ని కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేటుల అనైతిక డిస్కౌంట్ లను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మందుల దుకాణాల యజమానుల సమస్యలపై ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా బబంద్ లో భాగంగా వేములవాడలో కూడా దుకాణాలను బంద్ చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపుల యజమానులు నగుబోతు రమేష్, బొడ్ల అజయ్, శ్రీనివాస్, మల్లేశం, బిక్షపతి, రాజు, బుచ్చిరెడ్డి, రాజేష్ తదితరులు ఉన్నారు.